ప్రజా సేవే లక్ష్యం... ప్రజలే బలం..

ప్రజాసేవకు పట్టం.. నాయకులపై నమ్మకానికి ప్రతిఫలం! కోలగుట్ల ఎంపీపీగా గాలి పద్మావతి, వెల్దుర్తి ఎంపీపీగా వజ్రం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తమకు దక్కిన పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే అరుదైన అవకాశంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా తమ ప్రియతమ నాయకులు, డేరింగ్ డ్యాషింగ్ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి, డైనమిక్ ఎంపీ కృష్ణదేవరాయలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తమపై నమ్మకం ఉంచిన కోలగుట్ల, వెల్దుర్తి ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ మార్గదర్శకత్వంలో, తమ నాయకుల సూచనలతో ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితమై పనిచేస్తామని స్పష్టం చేస్తున్నారు. పదవిని బాధ్యతగా స్వీకరించి, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని హామీ ఇస్తున్నారు.

వానొచ్చినా వెనక్కి తగ్గని ప్రచార పర్వం!

గల్లీగల్లీలో లక్ష్మీ అపర్ణ పర్యటన..

ప్రజలతో మమేకం

అశోక్‌నగర్ నుంచి కొత్తపేట వరకు విస్తృత ప్రచారం..

గుంటూరు రక్షణ బ్యూరో..

వానొచ్చినా.. ప్రచార జోరు ఆగలేదు! చినుకులు నేలను తడుపుతుంటే.. లక్ష్మీ అపర్ణ అడుగులు ప్రజల చెంతకు సాగాయి. జోరువానను సైతం లెక్కచేయకుండా అశోక్‌నగర్, లక్ష్మీపురం, కొత్తపేట వీధుల్లో పర్యటిస్తూ ఆత్మీయ పలకరింపులతో ఓటర్లను కలిశారు. ప్రజా సమస్యలను ఆలకిస్తూ, గుంటూరు అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేస్తామని చెబుతూ.. తనతోపాటు 76 డివిజన్ల కూటమి అభ్యర్థులకు మద్దతివ్వాలని అభ్యర్థించారు.

వివరాలు 5లో..

బ్రహ్మ వ్యూహం.. కృష్ణుడి ప్రచారం!

మున్సిపల్ సమరానికి జూలకంటి బ్రహ్మనందరెడ్డి వ్యూహరచన..

శోభా.. సుష్మా.. శివ... పద్మ.

నాగ.. బ్రహ్మ.. కేశవ్.. గౌతమ్..

రంగంలో కి

నేడు కృష్ణుడు..

రేపు డొక్కా ప్రచారం...

మాచర్లలో రాజకీయ వేడి....

మాచర్ల మున్సిపల్ రాజకీయ చదరంగంలో ఒక్కో అడుగు ఓ వ్యూహం.. ఒక్కో నాయకుడి కదలిక ఓ కొత్త సమీకరణం! జూలకంటి బ్రహ్మనందరెడ్డి రచిస్తున్న రాజకీయ వ్యూహాలకు క్షేత్రస్థాయిలో శోభా, సుష్మా, శివ, పద్మ,నాగ, బ్రహ్మం, కేశవ్, గౌతమ్, వజ్రం వంటి నేతలు తమదైన శైలిలో పదును పెడుతున్నారు. వార్డుల వారీగా బలాబలాల బేరీజు.. సామాజిక సమీకరణాల లెక్కలు.. అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు.. ఇలా తెరవెనుక కసరత్తు సాగుతుండగానే ప్రచార రంగంలోకి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రేపు డొక్కా మాణిక్ వరప్రసాద్ అడుగుపెట్టనున్నారు. దీంతో మాచర్లలో రాజకీయం సాధారణ పోటీని దాటి వ్యూహాల సమరంగా మారుతోంది. బ్రహ్మ వ్యూహానికి కృష్ణుడి ప్రచారం తోడైతే.. వార్డుల యుద్ధంలో కూటమి లెక్కలు ఏ మలుపు తిరుగుతాయన్నదే ఇప్పుడు అసలు ఉత్కంఠ!

శిలార్ రక్షణ ప్రత్యేక ప్రతినిధి:..

వివరాలు 6లో..

బాపట్ల వైసీపీలో అంతర్మథనం....

ప్రచార బరిలో కనిపించని కోన నాయకత్వం..

అభ్యర్థులకు అండ ఏదీ? వైసీపీ శ్రేణుల్లో ఆందోళన

వైసీపీ నాయకత్వ వైఖరి పై కార్యకర్తల్లో అనేక ప్రశ్నలు

ఎన్నికల సమరం వేడెక్కుతోంది.. గ్రామగ్రామాన ప్రచార హోరు పెరుగుతోంది.. అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కానీ బాపట్ల వైసీపీ రాజకీయాల్లో మాత్రం ఇప్పుడు మరో చర్చ తెరపైకి వచ్చింది. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ప్రచార బరిలో కనిపించకపోవడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్న ఆసక్తి రేపుతోంది. అభ్యర్థులు క్షేత్రస్థాయిలో పోరాడుతున్న వేళ కీలక నాయకుడి పాత్రపై చర్చ మొదలైంది. ఇది వ్యూహాత్మక మౌనమా.. ప్రచారానికి దూరంగా ఉండటానికి ఇతర కారణాలున్నాయా? అన్నది స్పష్టత లేని అంశంగా మిగిలింది. మరోవైపు కూటమి ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో వైసీపీ నాయకత్వం తదుపరి కార్యాచరణపై రాజకీయ వర్గాలు దృష్టి సారించాయి. కోన రఘుపతి ప్రచారంలోకి వస్తారా? అభ్యర్థులకు బహిరంగంగా మద్దతు తెలుపుతారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

జగదీష్ బాపట్ల, ప్రత్యేక ప్రతినిధి:

24-10-26 rakshana - Copy_praja jyothi Medhak.qxd 10/29/2026 6:49 AM Page 3

నగరంలో కమిషనర్ క్షేత్రస్థాయి పర్యటన

డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

గుంటూరు రక్షణ న్యూస్

అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగరంలో ఎక్కడా మురుగు నీరు నిలిచిపోవడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం, రహదారులపై నీరు నిలవడం వంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ మయూరి అశోక్ ఆదేశించారు. బుధవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని డ్రైనేజీలు, నాలాలు, ఇతర ప్రాంతాల్లో ఎక్కడా అడ్డంకులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. అవసరమైన మేరకు సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు, జేసీబీలు, నాలా

యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీల్లో వ్యర్థ పదార్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, వాటిని వెంటనే తొలగించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షపు నీరు నిలిచే ఐటీసీ రోడ్డు, జేకేసీ కాలేజ్ రోడ్డు, పట్టాభిపురం ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ బ్లాకేజీలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధిత ఎస్ఈలు, ఎస్ఎస్‌లు, వార్డు శానిటేషన్ సెక్రటరీలు తమ పరిధిలోని ప్రాంతాల్లో నిరంతరం పర్యటిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఎక్కడైనా డ్రైనేజీ ఓవర్‌ఫ్లో సమస్యలు తలెత్తే అవకాశం ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించాలని, సమస్యలు తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ బృందాలను నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచాలని, అవసరమైన యంత్రాలు, సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసినా నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారిశుద్ధ్య నిర్వహణలో అంతరాయం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నగర కమిషనర్ మయూరి అశోక్ స్పష్టం చేశారు.

రహదారులపై అడ్డంకుల తొలగింపు

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రాకపోకల పునరుద్ధరణ

అమర్తలూరు రక్షణ న్యూస్

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో బాపట్ల జిల్లాలో ఈదురుగాలులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా పోలీసు అధికారులు తక్షణ చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అమర్తలూరు--గోవాడ మార్గంలో ఈదురుగాలుల కారణంగా భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే అమర్తలూరు ఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రోడ్డుపై పడిన చెట్టును తొలగించే చర్యలు చేపట్టారు. చెట్టును పూర్తిగా తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించడంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ఎక్కడైనా చెట్లు కూలిపోవడం, రహదారులపై అడ్డంకులు ఏర్పడటం వంటి ఘటనలు చోటుచేసుకుంటే ప్రజలకు అసౌకర్యం కలగకుండా వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, రహదారులపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసులను లేదా బాపట్ల జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 83338 13228, డయల్ 112 ద్వారా సంప్రదించాలని పోలీసులు సూచించారు.

ప్యార్లీ డ్రెయిన్‌ను పరిశీలించిన తహసీల్దార్ సలీమా

బాపట్ల రక్షణ న్యూస్

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా బాపట్ల మండలం మరుప్రోలువారిపాలెం గ్రామ పరిధిలోని ప్యార్లీ డ్రెయిన్ వద్ద నీటి ప్రవాహాన్ని బాపట్ల మండల తహసీల్దార్ సలీమా, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. తుఫాన్ కారణంగా వర్షాలు కురిసినప్పుడు డ్రెయిన్‌లో నీటి ప్రవాహం ఏ విధంగా ఉంటోంది, వంతెన వద్ద నీరు సాఫీగా ప్రవహిస్తోందా అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడకుండా, పరిసర గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా పరిస్థితులను అంచనా వేసేందుకు ఈ పరిశీలన చేపట్టారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, డ్రెయిన్‌లు, వంతెనల వద్ద నీటి ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితులకు అనుగుణంగా తగిన చర్యలు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉంది. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఈ పర్యటన స్పష్టం చేస్తోంది.

చెట్లు తొలగించి ట్రాఫిక్ పునరుద్ధరణ

నగరం రక్షణ న్యూస్

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో వీస్తున్న భారీ ఈదురుగాలుల కారణంగా రహదారులపై చెట్లు విరిగిపడుతున్న నేపథ్యంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. నగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపట్నం--రేపల్లె ప్రధాన రహదారిపై భారీ చెట్టు కూలి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే నగరం ఎస్ఐ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని, రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు కొమ్మలను తొలగించారు. పోలీసుల తక్షణ చర్యలతో ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. తుఫాన్ నేపథ్యంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారులపై అడ్డంకులను తొలగిస్తూ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్

గుంటూరు రక్షణ న్యూస్

ఎన్నికల విధులకు కేటాయించబడి, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగుల కోసం ఏసీ కాలేజీలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని నగర కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ కె. మయూర్ అశోక్ బుధవారం పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు రద్దీకి గురికాకుండా ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఓటింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోని అర్హులైన ఉద్యోగులు బుధవారం సాయంత్రం 5 గంటలలోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు.

తుఫాన్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండండి

కోవెలమూడి లక్ష్మీ అపర్ణ విజ్ఞప్తి



గుంటూరు రక్షణ న్యూస్

అర్నబ్ తుఫాన్ ముప్పు నేపథ్యంలో గుంటూరు నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ విజ్ఞప్తి చేశారు. తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. ఈదురుగాలులు, భారీ వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు, హోర్డింగులకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నగర శివారు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ, ప్రభుత్వ అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమని పేర్కొన్న కోవెలమూడి లక్ష్మీ అపర్ణ, తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, తమ కుటుంబ సభ్యుల క్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరు తూర్పులో వైసీపీకి షాక్.

టీడీపీలోకి మాజీ మేయర్ అంజలి దంపతులు

గుంటూరు రక్షణ న్యూస్

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. రెండో డివిజన్ వైసీపీ మాజీ కార్పొరేటర్ మద్ది అంజలి, ఆమె భర్త, వైసీపీ డివిజన్ అధ్యక్షుడు మద్ది సత్యనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ నాయకుడు భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు అంజలి, సత్యనారాయణ తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమ నిర్ణయానికి కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని విమర్శించారు.

రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చిన ఘనత వైసీపీ పాలకులదేనని ఆరోపించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో గత పదేళ్లుగా అభివృద్ధి కనిపించలేదని, ప్రధాన రహదారులు సైతం గుంతలమయంగా మారాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నాయకులు టీడీపీలో చేరుతున్నారని నసీర్ పేర్కొన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలు దూరమవుతున్నారని విమర్శించారు. గుంటూరు తూర్పులో వైసీపీకి చెందిన మాజీ కార్పొరేటర్, ఆమె భర్త టీడీపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

24-10-26 rakshana - Copy_praja jyothi Medhak.qxd 10/29/2026 6:49 AM Page 4

మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

పల్నాడు, రక్షణ న్యూస్

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. బుధవారం మాచర్ల మున్సిపాలిటీలోని స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రం, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, ఉపాధ్యాయులు ముందుగానే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో టేబుళ్లు, బ్యారికేడ్లు, రిసెప్షన్ తదితర ఏర్పాట్లను నిబంధనల ప్రకారం పూర్తి

చేయాలన్నారు. వర్షాలు కురిసినా ఎన్నికల సామగ్రి పంపిణీకి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించే క్రమంలో ఏ పోలింగ్ కేంద్రం బాక్సులను ఏ టేబుల్ వద్దకు పంపించాలనే అంశంపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. బాక్సుల తరలింపులో గందరగోళానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ టేబుళ్లు, రౌండ్లు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఇదిలా ఉండగా, పిడుగురాళ్ల మండలంలోని చిన్న గార్లపాడు, పెద్ద గార్లపాడు గ్రామాల్లో పవర్‌గ్రిడ్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన ప్రభుత్వ భూములను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిపాదిత స్థలాల సరిహద్దులు, విస్తీర్ణం, భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాచర్ల మున్సిపాలిటీలో రైతు బజార్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి, అవసరమైన వివరాలను సేకరించారు.

అర్నాబ్ తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

క్షేత్రస్థాయిలోనే అధికారులు.. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా

గుంటూరు, రక్షణ న్యూస్

అర్నాబ్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలు, బలమైన గాలుల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని గుంటూరు జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ ఆదేశించారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో పరిస్థితిని సమీక్షించారు. రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దుగ్గిరాల, మంగళగిరి, చేబ్రోలు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపారు. గాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉన్నందున రహదారులపై రాకపోకలకు అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలన్నారు. దుగ్గిరాల మండలం ఈమని వద్ద కూలిన చెట్టును ఇప్పటికే తొలగించినట్లు అధికారులు

తెలిపారు. రహదారులు, భవనాలు, పంచాయతీరాజ్ శాఖల ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని కలెక్టర్ సూచించారు. జలవనరుల శాఖ అధికారులు ప్రకాశం బ్యారేజీతో పాటు ఇతర కాలువల్లో నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లాలో పాఠశాలలు, కళాశాలలకు బుధవారం సెలవు ప్రకటించినట్లు తెలిపారు. యానాది కుటుంబాలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించామని, అక్కడ వారికి నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు, చెరువులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తూ, రోజంతా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ లాం బ్రిడ్జి, కొండవీటి వాగును తనిఖీ చేశారు. నీటి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాగులు, వంకలపై నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటే రాకపోకలను నిలిపివే యాలని, ప్రమాదాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు.

నవంబరు 5న జడ్పీటీసీ, ఎంపీటీసీ పోలింగ్

7న ఓట్ల లెక్కింపు.. మారిన తేదీలను గమనించాలని కలెక్టర్ సాయికాంత్ వర్మ సూచన

గుంటూరు, రక్షణ న్యూస్

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నవంబరు 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఓట్ల లెక్కింపు నవంబరు 7న చేపట్టనున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఎన్నికలకు సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించిందని, ఓటర్లు మారిన తేదీలను గమనించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి

సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నవంబరు 7న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తయిందని, ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాలను కూడా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఓటరూ పోలింగ్ రోజున తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

బాధితులకు భరోసాగా కమిషనర్ హాసిని

బాపట్ల రక్షణ న్యూస్

అర్నాబ్ తుఫాను నేపథ్యంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఎం. హాసిని ముందస్తు రక్షణ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా రాజీవ్‌గాంధీ కాలనీలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న బాధితులకు స్వయంగా 70 ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. పునరావాస కేంద్రంలో బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించిన కమిషనర్, తాగునీరు, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతులు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు మున్సిపల్

సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని హాసిని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణరక్షణే పురపాలక సంఘం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు ఆందోళన చెందకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ సిబ్బందిని సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

నవంబరు 1న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్

పల్నాడు, రక్షణ న్యూస్

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో నవంబరు 1న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కృతికా శుక్లా తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో నవంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, అర్హులైన ప్రతి ఓటరూ ఎన్నికల రోజున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ఏఐని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి

విద్యార్థులు సొంత ఆలోచనలకు పదును పెట్టాలి.. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

గుంటూరు, రక్షణ న్యూస్

: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూనే విద్యార్థులు తమ సొంత ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె. గంగాధరరావు సూచించారు. విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ అండ్ లా ఆధ్వర్యంలో నూతన విద్యార్థుల కోసం బుధవారం నిర్వహించిన ఓరియంటేషన్, ఇండక్షన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) సాధనాలను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, వాటిపై ఆధారపడటానికి ముందు ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితులను గుడ్డిగా నమ్మవద్దని హెచ్చరించారు. విశ్వవిద్యాలయంలోని విద్యా వనరులను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. రెక్టర్ ప్రొఫెసర్ ఆర్. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయం, ప్రయోగశాలలు, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని ఉపయోగించుకుని తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయం దేశంలో ఐదో ర్యాంకులో ఉందని పేర్కొంటూ, మరింత ఉన్నత స్థానానికి చేరుకునేందుకు విద్యార్థులు, అధ్యాపకులు సమష్టిగా కృషి చేయాలన్నారు. విశిష్ట అతిథి ఎస్. భరత్ కుమార్ మాట్లాడుతూ విద్య అనేది కేవలం డిగ్రీలు, మార్కులకే పరిమితం కాకుండా మానవత్వం, వ్యక్తిత్వం, నైతిక విలువలను పెంపొందించాలని అన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. ముఖ్య అతిథి, ఆంధ్రప్రదేశ్ ఈగల్ ఐజీపీ రవి కృష్ణ, ఐపీఎస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే ఈగల్ హెల్ప్‌లైన్ 1972కు తెలియజేయాలని కోరారు. విశ్వవిద్యాలయంలోని ఈగల్ క్లబ్‌ల ద్వారా మాదకద్రవ్యాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్య అతిథి రవి కృష్ణ, విశిష్ట అతిథి ఎస్. భరత్ కుమార్‌లను సత్కరించారు. కార్యక్రమంలో ఈసీ సభ్యుడు ప్రొఫెసర్ త్రిమూర్తిరావు, డాక్టర్ జ్యోతిర్మయి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల విషయంలో ఎన్నికల నిబంధనలు పాటించాలి

గుంటూరు రక్షణ న్యూస్

ఓటరు స్లిప్పుల పంపిణీలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అథారిటీ కె. మయూర్ అశోక్ హెచ్చరించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు స్లిప్పులను తెల్లటి కాగితంపైనే ముద్రించాలని, వాటిపై అభ్యర్థి పేరు, రాజకీయ పార్టీ పేరు, ఎన్నికల గుర్తు ఉండకూడదని స్పష్టం చేశారు. స్లిప్పులపై ఓటరు పేరు, తండ్రి లేదా భర్త పేరు, వార్డు సంఖ్య, పోలింగ్ కేంద్రం సంఖ్య, ఓటర్ల జాబితాలోని వరుస సంఖ్య మాత్రమే ఉండాలని తెలిపారు. నగరంలో కొన్ని పార్టీల అభ్యర్థులు నిబంధనలకు విరుద్ధంగా పార్టీ పేర్లు, గుర్తులతో స్లిప్పులు పంపిణీ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై నివేదిక ఇవ్వాలని అదనపు కమిషనర్ (ఎస్డబ్ల్యూ)ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. జీఎంసీ పరిధిలోని 596 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 596 మంది బీఎల్‌ఓల ద్వారా ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టగా, బుధవారం నాటికి 75 శాతం పూర్తయిందని కమిషనర్ వెల్లడించారు.

టీడీపీలో చేరిన వేటపాలెం మాజీ ఎంపీపీ విజయలక్ష్మి

వేటపాలెం రక్షణ న్యూస్

వేటపాలెం మాజీ ఎంపీపీ నున్న విజయలక్ష్మి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు పోలకం చంద్రశేఖర్ ఆహ్వానం మేరకు సాయంత్రం 5 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన ఆమె పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయలక్ష్మికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, విజయలక్ష్మిని తన సోదరిలా చూసుకుంటానని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎమ్మెల్యే మంచితనం, పరిపాలనా దక్షత తనను ఆకర్షించాయని తెలిపారు. నాచక భద్రయ్యకు జెడ్పీటీసీ సీటు కేటాయించడం దేవాంగ కులస్తులకు ఇచ్చిన గౌరవంగా భావించానని, అందుకే సంతోషంతో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు.

కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

చీరాల రక్షణ న్యూస్

చీరాల పట్టణంలోని 15వ వార్డు కూటమి అభ్యర్థి మామిడాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి హానీ స్పందన విజయమే లక్ష్యంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ యువ నాయకుడు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని, ఇదే అభివృద్ధి ప్రతి వార్డుకు చేరాలంటే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని గౌరీ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నామని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగేందుకు కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య నాయకత్వంలో చీరాల పట్టణాన్ని అన్ని

రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రశాంతమైన, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కూటమి అభ్యర్థుల గెలుపు కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వానొచ్చినా వెనక్కి తగ్గని ప్రచార పర్వం!

మొదటి పేజీ తరువాయి

గుంటూరు రక్షణ బ్యూరో..

గుంటూరు: ఆకాశం మేఘావృతమై జోరువాన కురుస్తున్నా.. ఎన్నికల ప్రచారంలో మాత్రం జోరు తగ్గలేదు. వాతావరణం ప్రతికూలించినా ప్రజలను నేరుగా కలుసుకోవాలన్న లక్ష్యంతో ఎన్డీఏ కూటమి మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణ ప్రచారాన్ని కొనసాగించారు. అశోక్‌నగర్, లక్ష్మీపురం, కొత్తపేట ప్రాంతాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, నగర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సాగిన ఈ పర్యటనలో ప్రజలతో మమేకమవుతూ ఓట్ల అభ్యర్థన చేశారు.నగర ఎన్నికల ప్రచారంలో భాగంగా లక్ష్మీ అపర్ణ ఆయా ప్రాంతాల్లోని వీధులు, నివాస ప్రాంతాలను సందర్శించారు. స్థానికులను పలకరిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రాంతాల వారీగా ఉన్న అవసరాలపై ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడమే కాకుండా, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ముఖ్యమనే అంశాన్ని తన ప్రచారంలో ప్రస్తావించారు. నగర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొంటూ, స్థానికుల సూచనలు, సలహాలను స్వీకరించారు.

76 డివిజన్లలో కూటమికి మద్దతివ్వండి

గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని లక్ష్మీ అపర్ణ ఓటర్లను కోరారు. మేయర్ అభ్యర్థిగా తనకు, నగరంలోని 76 డివిజన్లలో పోటీ చేస్తున్న కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని ప్రచారంలో వివరించారు.ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నివాస ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడం ద్వారా ప్రాధాన్య క్రమంలో పరిష్కార మార్గాలను అన్వేషించవచ్చని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, సమస్యలపై స్పందించే పాలన నగర ప్రగతికి దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రతికూల వాతావరణంలోనూ ప్రచారం

వర్షం కారణంగా ప్రచారానికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నప్పటికీ, లక్ష్మీ అపర్ణ పర్యటనను కొనసాగించారు. స్థానికులను నేరుగా కలుసుకుని తన అభ్యర్థిత్వానికి మద్దతు కోరారు. ప్రచార కార్యక్రమంలో కార్యకర్తలు, కూటమి నాయకులు, స్థానిక ప్రతినిధులు పాల్గొని ఓటర్లను కలిశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలతో మాట్లాడి ఎన్నికల ప్రాధాన్యాన్ని వివరించారు.ఎన్నికల ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకోవడమే ప్రధానమని లక్ష్మీ అపర్ణ పేర్కొన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కోరారు. నగర ప్రజల ఆదరణ, సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. అశోక్‌నగర్, లక్ష్మీపురం, కొత్తపేట ప్రాంతాల్లో సాగిన పర్యటనతో ప్రచారాన్ని మరింత విస్తృతం చేస్తూ, ఓటర్లను నేరుగా కలుసుకోవడంపై ఆమె దృష్టి సారించారు.

బ్రహ్మ వ్యూహం.. కృష్ణుడి ప్రచారం!

మొదటి పేజీ తరువాయి

శిలార్ రక్షణ ప్రత్యేక ప్రతినిధి:..

మాచర్ల రాజకీయ కురుక్షేత్రంలో మరో అంకానికి తెరలేచింది! జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలపై దృష్టి సారించి ముందుకు సాగిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. ఆ ఘట్టం ముగియగానే మున్సిపల్ ఎన్నికలపై గురిపెట్టారు. వార్డుల వారీగా అభ్యర్థుల బలాబలాలు, సామాజిక సమీకరణాలు, మెజారిటీ అవకాశాలను అంచనా వేస్తూ ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు బ్రహ్మానందరెడ్డి వ్యూహరచన.. మరోవైపు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రచార పర్యటన.. వెరసి మాచర్ల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నేడు ఎంపీ ప్రచారం, రేపు మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్ వరప్రసాద్ పర్యటన నేపథ్యంలో కూటమి శ్రేణుల్లో సందడి పెరుగుతోంది. ఈ పరిణామాలను స్థానిక రాజకీయ వర్గాలు 'బ్రహ్మ వ్యూహం.. కృష్ణుడి ప్రచారం'గా అభివర్ణిస్తున్నాయి.

ఏకగ్రీవాల ఘట్టం ముగిసి.. మున్సిపల్‌పై గురి!

స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వరుసగా ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది. తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలపై దృష్టి సారించి పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసిన ఆయన.. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలపై కసరత్తును వేగవంతం చేసినట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకుల విజయోత్సాహాన్ని కొనసాగిస్తూ తదుపరి ఎన్నికలకూ అదే స్థాయి సమన్వయంతో వెళ్లాలన్నది కూటమి లక్ష్యంగా కనిపిస్తోంది.ఈ క్రమంలో బ్రహ్మానందరెడ్డి కుటుంబ సభ్యులు గౌతమ్‌రెడ్డి, అక్కిరెడ్డి, శోభారెడ్డితో పాటు కీలక నాయకులు వార్డుల రాజకీయ పరిస్థితులపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కడ ఎవరు పోటీకి సిద్ధంగా ఉన్నారు? ఏ అభ్యర్థికి స్థానికంగా ఎంత మద్దతు ఉంది? ఏ సామాజిక వర్గాల ఓట్లు కీలకం కానున్నాయి? ఏ వార్డులో మెజారిటీ సాధించేందుకు ఎలాంటి వ్యూహం అనుసరించాలి? అనే అంశాలపై సమీక్షలు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.కేవలం అభ్యర్థుల ఎంపికతోనే సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో ప్రజల స్పందనను తెలుసుకోవడం, స్థానిక నాయకుల మధ్య సమన్వయం పెంచడం, వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించడం వంటి అంశాలకూ ప్రాధాన్యం ఇస్తున్నట్లు సమాచారం. జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థాయిలో సాధించిన విజయాల ప్రభావాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగించాలన్న ఆలోచనతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది.

శోభా.. సుష్మా.. శివ.. నాగ.. రంగంలోకి కీలక నేతలు!

మాచర్ల మున్సిపల్ రాజకీయాల్లో శోభారెడ్డి, సుష్మారెడ్డి, శివ, నాగ, బ్రహ్మ, కేశవ్, గౌతమ్ తదితర నాయకుల కదలికలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. మార్కెట్ యార్డు చైర్మన్‌తో పాటు స్థానికంగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ వార్డుల వారీగా ప్రచారానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న సుష్మారెడ్డి సహా కీలక నేతల కదలికలు రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి.ఒక్కో వార్డులో ఒక్కో రకమైన పరిస్థితి ఉండటంతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలను రూపొందిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభ్యర్థుల సామాజిక నేపథ్యం, ప్రజల్లో ఉన్న గుర్తింపు, స్థానిక సమస్యలపై వారి స్పందన, ప్రత్యర్థుల బలం వంటి అంశాలను బేరీజు వేస్తున్నారు. పార్టీకి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో మద్దతును మరింత బలోపేతం చేయడం, పోటీ తీవ్రంగా ఉండే వార్డుల్లో ప్రత్యేక దృష్టి సారించడం వంటి అంశాలపై చర్చలు సాగుతున్నట్లు సమాచారం.మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి అవకాశం ఇవ్వకూడదన్న లక్ష్యంతో కూటమి శ్రేణులు విస్తృతంగా పనిచేస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచుకోవడం, అసంతృప్తులను బుజ్జగించడం, స్థానిక నాయకుల మధ్య సమన్వయం పెంచడం, ఓటర్లతో నేరుగా మమేకం కావడంపై దృష్టి సారిస్తున్నారు. ప్రచారాన్ని విస్తరించడంతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.అయితే ఎన్నికల్లో అసలు బలం ప్రజల మద్దతే. నాయకుల వ్యూహాలు, ప్రచార హోరు ఎంత ఉన్నా అభ్యర్థుల విశ్వసనీయత, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజల స్పందనే తుది ఫలితాలను నిర్ణయించనున్నాయి. అందుకే మున్సిపల్ పోరులో ముందంజ వేయాలంటే ప్రతి వార్డులోనూ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నేడు కృష్ణదేవరాయలు.. రేపు డొక్కా.. పెరగనున్న రాజకీయ వేడి!

ఇప్పటికే స్థానిక స్థాయిలో సాగుతున్న కసరత్తుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రచారం తోడవుతుండటం కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచుతోంది. నేడు ఆయన మాచర్లలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేసే అవకాశముంది. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో కలిసి ఎంపీ ప్రజల్లోకి వెళితే స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించేందుకు వేదిక ఏర్పడనుంది.ఈ ఇద్దరు నేతల సమన్వయాన్ని రాజకీయ వర్గాలు 'బ్రహ్మ--కృష్ణుల జోడీ'గా అభివర్ణిస్తున్నాయి. ఒకవైపు ఎమ్మెల్యే స్థానిక రాజకీయ సమీకరణాలపై దృష్టి సారిస్తుండగా.. మరోవైపు ఎంపీ ప్రచార కార్యక్రమాలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపనున్నారన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మహాభారతంలో కృష్ణుడి వ్యూహం, అర్జునుడి లక్ష్యం కీలకమైనట్లుగా.. మాచర్ల రాజకీయాల్లోనూ ఈ నేతల సమన్వయం ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.ఇక రేపు మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్ వరప్రసాద్ ప్రచారంలో పాల్గొననున్న నేపథ్యంలో రాజకీయ సందడి మరింత పెరిగే అవకాశముంది. కీలక నేతల పర్యటనలతో కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం, స్థానిక నాయకుల మధ్య సమన్వయం పెంచడం, ప్రచార కార్యక్రమాలను విస్తరించడం వంటి అంశాలకు ప్రాధాన్యం లభించనుంది. వరుసగా కీలక నాయకులు ప్రచార బరిలోకి దిగుతుండటంతో మున్సిపల్ ఎన్నికలపై చర్చ మరింత ఊపందుకుంటోంది.మొత్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ ఎన్నికల ఘట్టం నుంచి మున్సిపల్ పోరువైపు అడుగులు వేస్తున్న జూలకంటి బ్రహ్మానందరెడ్డి బృందం.. వార్డుల వారీగా బలాబలాలను అంచనా వేస్తూ ముందుకు సాగుతోంది. శోభా, సుష్మా, శివ, నాగ, బ్రహ్మ, కేశవ్, గౌతమ్ వంటి నాయకుల కదలికలు.. ఎంపీ కృష్ణదేవరాయలు, డొక్కా పర్యటనలు కలగలిసి మాచర్ల రాజకీయాలను మరింత ఆసక్తికరంగా మారుస్తున్నాయి. ఈ సమన్వయం కూటమికి ఎంతవరకు కలిసివస్తుంది? ఏ వార్డులో ఎవరికి ఆధిక్యం లభిస్తుంది? మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారు? అన్నది రానున్న రోజుల్లో తేలనుంది.

24-10-26 rakshana - Copy_praja jyothi Medhak.qxd 10/29/2026 6:49 AM Page 6

బాపట్ల వైసీపీలో అంతర్మథనం...

మొదటి పేజీ తరువాయి

జగదీష్ బాపట్ల, ప్రత్యేక ప్రతినిధి:

బాపట్ల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ వైసీపీ సీనియర్ నేత కోన రఘుపతి ప్రచారంలో కనిపించకపోవడం రాజకీయంగా చర్చకు దారితీస్తోంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతున్న సమయంలో నియోజకవర్గ స్థాయిలో కీలకంగా భావించే నాయకుడు ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా కనిపించకపోవడంపై పార్టీ వర్గాల్లో ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అభ్యర్థులకు దిశానిర్దేశం చేయాల్సిన సమయంలో నాయకత్వం కనిపించకపోవడం పార్టీ ప్రచారంపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ స్థానికంగా సాగుతోంది.

ప్రచార బరిలో కనిపించని కోన నాయకత్వం..

ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు పార్టీ నాయకుల ప్రచారం, కార్యకర్తల సమన్వయం, క్షేత్రస్థాయి పర్యటనలు కీలకంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో కోన రఘుపతి ప్రచారంలో పాల్గొనకపోవడానికి కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన గైర్హాజరుపై స్పష్టత లేకపోవడంతో పార్టీ శ్రేణుల్లో సందిగ్ధత నెలకొందన్న చర్చ వినిపిస్తోంది. అయితే, ఆయన ప్రచారానికి దూరంగా ఉండటానికి గల కారణాలపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు.

కూటమి ప్రచార జోరు.. వైసీపీలో చర్చ

మరోవైపు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కూటమి అభ్యర్థులతో కలిసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థులకు నియోజకవర్గ స్థాయి నాయకత్వం నుంచి ఎలాంటి సహకారం అందుతోంది, పార్టీ శ్రేణులను సమన్వయం చేసేందుకు ఎలాంటి కార్యాచరణ చేపడుతున్నారు అన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ప్రత్యర్థి ప్రచారాన్ని ఎదుర్కోవాల్సిన సమయంలో వైసీపీ నాయకత్వం అనుసరిస్తున్న వ్యూహంపై స్పష్టత అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అభ్యర్థుల్లో నిరుత్సాహం, కేడర్‌లో అనుమానాలు

నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు పార్టీ నాయకత్వం నుంచి లభించే మద్దతు కీలకం. ఈ నేపథ్యంలో కోన రఘుపతి ప్రచారంలో కనిపించకపోవడం అభ్యర్థుల్లో నిరుత్సాహానికి దారితీస్తుందా అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. కార్యకర్తలు, అభ్యర్థులు ఆశించే స్థాయిలో నాయకత్వం ప్రచార బాధ్యతలు చేపడుతుందా లేదా అన్న అంశంపై చర్చ జరుగుతోంది. అయితే, అభ్యర్థులం దరిలోనూ నిరుత్సాహం నెలకొందని నిర్ధారించే సమాచారం లేదు.

కోన మౌనానికి తెరపడేదెప్పుడు?

నామినేషన్ల సమయంలో పివి పాలెం ఎంపీటీసీ కార్యాలయం వద్ద కోన రఘుపతి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పరస్పరం మాట్లాడుకున్న ఘటనను కూడా స్థానిక రాజకీయ వర్గాలు ప్రస్తావిస్తున్నాయి. అయితే, ఆ సంభాషణలో ఏం చర్చించుకున్నారు, ప్రస్తుత ప్రచార పరిణామాలతో దానికి సంబంధం ఉందా అన్న విషయాశీ ఇప్పుడు నియోజకవర్గ వైసిపి పార్టీ కార్యకర్తల్లో తెరలేపుతున్న అనుమానం అని సమాచారం. ఈ నేపథ్యంలో కోన రఘుపతి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా, అభ్యర్థులకు మద్దతుగా ఎలాంటి కార్యక్రమాలు చేపడతారు అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు బాపట్ల నియోజకవర్గం వైసీపీ కార్యకర్తల ముందు ఉన్న ప్రశ్న ఒక్కటే అసలు కోణారఘుపతి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా వైసిపి అభ్యర్థులకు మద్దతు తెలియజేయమని ప్రజలను కొరతారా తమ ప్రయాణం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎన్నికల ఏర్పాట్లపై ఎస్పీ తనిఖీలు

వినుకొండ రక్షణ న్యూస్

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వినుకొండ పట్టణంలో చేపట్టిన ఏర్పాట్లను పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహళ్లి బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. లయోలా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రంతో పాటు నిర్మల హైస్కూల్‌లోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు కౌంటింగ్ టేబుళ్లు, బ్యారికేడింగ్, ఇతర మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఎన్నికల విధులకు అవసరమైన సామగ్రి పంపిణీ సమయంలో వర్షం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించే సమయంలో గందరగోళానికి తావులేకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రౌండ్ల నిర్వహణ, ఎన్నికల సిబ్బంది రిసెప్షన్, ఇతర విధులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేసి, ఎన్నికల విధులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

నూతన ఎంపీటీసీకి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు

బాపట్ల రక్షణ న్యూస్

కారంచేడు మండలం కొడవలివారిపాలెం ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొసరాజు సురేంద్రబాబు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు అందజేశారు. నూతన ఎంపీటీసీగా బాధ్యతలు చేపట్టనున్న సురేంద్రబాబును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సురేంద్రబాబుకు సూచించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజలకు 24 గంటలూ అందుబాటులో ఉంటూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించాలని సూచించారు. కొడవలివారిపాలెం ఎంపీటీసీగా కొసరాజు సురేంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గ్రామంలో, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఏకగ్రీవ ఎన్నిక ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీటీసీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాంతాల అభివృద్ధే పట్టం కడుతోంది..!

అఖండ మెజారిటితో విజయం సాధించాలి.!

-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

రక్షణ న్యూస్.మాచర్ల,

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో విస్తృతంగా కొనసాగుతున్న ప్రాంతాల అభివృద్ధే అభ్యర్థులకు పట్టం కడుతోందని మాచర్ల శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో బుధవారం పట్టణంలోని 28,29 వార్డులో ఉదయం పర్యటించి ప్రచారం చేపట్టగా.., సాయంత్రం 24,25 వార్డులో కూటమి అభ్యర్థుల గెలుపుతో పాటు చైర్మన్ అభ్యర్థి యెనుముల సుష్మాకేశవరెడ్డి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., మున్సిపాలిటి పరిధిలో దాదాపు రూ. 260 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్ అమృత్ స్కీం, నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి తప్ప.., ఎక్కడా అరాచకాన్ని క్షమించే

ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. అలజడులు సృష్టించి, అరాచకంతో స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలవాలని సైకోసైన్యం అధ్యక్షుడు జగన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన కుట్రలను ఆ పార్టీ నాయకులకు గ్రహించి, తత్వం బోధపడి పోటీ నుంచి తప్పుకున్నారని విమర్శించారు.

అఖండ మెజారిటితో విజయం సాధించాలి.!

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థులు అఖండ మెజారిటితో విజయం సాధించాలని ఎమ్మెల్యే జూలకంటి సతీమణి శోభారాణి, తనయులు గౌతమ్ జూలకంటి కోరారు. బుధవారం 13,14,9,10,11,12,4,5 వార్డుల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల తరుపున ప్రచారం చేపట్టారు. వందల కోట్లతో జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తూ.., అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థి సుష్మా కేశవరెడ్డిని భారీ మేజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, రాజబోయిన మధు, గుండాల శ్రీనివాస్ యాదవ్,బృంగా రమణారావు, సాతులూరి కుమార్, కొమెర దుర్గారావు, వజ్రం నాయక్, కొమెర అనంతరాములు, విరేశ్వరరావు,దొడ్డ చందు, చల్లా నాగమణి, కేతావత్ భవాని బాయ్, దాసరి అంజయ్య, జరుగుమల్లి అంకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.